క్లుప్తంగా

నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : వక్ఫ్ భూముల పరిరక్షణకు హైదరాబాద్ వక్ఫ్ బోర్డు కార్యాలయం ఎదుట ఈనెల 11న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక కోకన్వీనర్ షేక్ హమీద్‌పాషా కోరారు. శనివారం భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ముఖ్యుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వేదిక జిల్లా నాయకులు లతీఫ్, ఎండీ యూసుఫ్, కొలుపుల వివేకానంద్, అబ్దుల్ రెహమాన్, ఎండీ జలాల్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

భువనగిరిటౌన్: ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక ప్రగతి నిధి చట్టంపై అవగాహన ఉండాలని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సిటిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా బట్టు రామ చంద్రయ్య, బర్రె జహంగీర్, దొనకొండ రాములు, కన్వీనర్‌గా దర్గాయి నర్సింగరావు, కో ఆర్డినేటర్ గా బండారు రవివర్ధన్, కో కన్వీనర్లుగా కలకుంట్ల జయ, శంకర్, బూడిద శ్రీహరి, సభ్యులుగా హీరాలాల్, భాస్కర్ నాయక్, అన్నంపట్ల కృష్ణ, దాసు, లలిత, బర్రె నగేష్, కృష్ణ, స్వామి ఎన్నికయ్యారు.

బూత్ కమిటీలను బలోపేతం చేయాలి

మోత్కూరు: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించడానికి బూత్ కమిటీలు బలోపేతం చేయాలని బీజేపీ పరిశీలకుడు లింగాల శ్యాంసుందర్ రెడ్డి, కూరాకుల వెంకన్న కోరారు. శనివారం మోత్కూరు పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అధ్యక్షతన ఎస్‌వీఎం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు కొంతం నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు మరాటి అంజయ్య, సజ్జనం మనోహర్, ఉపాధ్యక్షుడు ఆరె శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు జినుకల దశరథ, నిలిగొండ మత్స్యగిరి, పోల్కం శివ, టంగుటూరి వెంకన్న, కందుకూరి ప్రకాష్, నల్ల మహేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేటకు ప్రచార రథం



ప్రచార రథం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

రాజాపేట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ప్రచార రథం శనివారం రాజాపేట మండల కేంద్రానికి చేరుకుంది. చల్లూరు, బేగంపేట, రేణికుంట, రాజాపేట, దూదివెంకటాపురం గ్రామాల మీదుగా రథం వెళ్లింది. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. రాజాపేటలోని శ్రీరామకృష్ణసాయి మందిరం నుంచి అభయాంజనేయ స్వామి, వివేకానంద సెంటర్ వరకు హరినామ సంకీర్తనలు, భజనలు చేస్తూ నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

రామన్నపేట: మండల కేంద్రానికి చెందిన గొరిగె మహేష్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి శనివారం లారీ డ్రైవర్స్ అసోషియేషన్ రూ.32,100, అతడి స్నేహితులు రూ.21,200 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మిర్యాల మల్లేశం, బండ లింగస్వామి, మల్గ రవి, ఎగ్గె లింగస్వామి, మండల లింగస్వామి, ప్రేమ్‌కుమార్, సురేష్, రమేష్, వెంకటేష్ ఉన్నారు.

అడ్డగూడూరు: మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన గుజ్జరి మధు (40) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శనివారం సగర సంఘం సభ్యులు పరామర్శించి, రూ.18 వేల ఆర్థిక సాయం అందజేశారు.

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన నల్గొండ అవిలమ్మ కుమార్తె రేణుక గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైంది. ఈమె సమస్యను స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా బాధితురాలి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, వైస్ చైర్మన్ వెంకటయ్య, తదితరులున్నారు.

వలిగొండ: మండలంలోని మొగిలిపాకకు చెందిన వట్టిపెల్లి యాదయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై శనివారం మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను అదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి పరామర్శించి, రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన శనిగారం చిలుకమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్ పరామర్శించి, రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట గంగపురం అర్జున్ గౌడ్, నల్ల నర్సింహ, పర్వతం లక్ష్మణ్, షబ్బీర్, శనిగారం మల్లేశ్, కరెవాల లింగం తదితరులు ఉన్నారు.

జనంపల్లిలో నీటికి కటకట

- భూగర్భజలాలు అడుగంటడంతో ఎండిపోయిన బోర్లు
- నీటి కోసం నానా తంటాలు
- ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించుకుంటున్న గ్రామస్తులు

రామన్నపేట: మండలంలోని జనంపల్లి గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య నెలకొంది. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లు ఎండిపోయాయి. నీళ్లకోసం నానా తంటాలు పడుతున్నారు. జనంపల్లి గ్రామంలో 480కి పైగా కుటుంబాలు ఉన్నాయి. జనాభా 2200 ఉంటుంది. ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఉంది. సురక్షిత మంచినీటి సరఫరాకు ఏడు స్కీం బోర్లు ఉన్నాయి. భూగర్భజలాలు అడుగంటి పోవడంతో బోర్లలో నీరు తగ్గిపోయింది. మార్కండేయస్వామి దేవాలయం, గ్రామపంచాయతీ వద్దగల బోర్లు పూర్తిగా ఎండిపోయాయి. మిగిలిన బోర్లను నాలుగైదు గంటలపాటు ఆపి



జనంపల్లిలో ట్యాంకర్‌తో నీళ్లు పట్టుకుంటున్న కాలనీవాసి

నీరు ఊరిన తరువాత గంటపాటు రన్ చేస్తున్నారు. అయినా జనాలకు సరిపడా నీరు అందడం లేదు.

ట్యాంకర్‌తో సరఫరా..

మార్కండేయస్వామి దేవాలయ ప్రాంగణంలోని బోరు ఎండిపోవడంతో నాలుగవ వార్డు ప్రజలకు సుమారు పదిరోజులుగా నీరు రావడం లేదు. దీంతో వార్డు ప్రజలు గ్రామపంచాయతీ ట్యాంకర్‌ను ఉపయోగించి నీటిని తెచ్చుకుంటున్నారు. ట్యాంకర్ నీటిని రూ.200 నుంచి రూ.300లకు కొనుగోలు చేస్తున్నారు. కొంత మంది సమీపంలోని ఎంపీటీసీ బావి వద్ద నుంచి తెచ్చుకుంటున్నారు. మరికొంత మంది బిందెలు, క్యాన్లలో సైకిళ్లు, బైకులపై వ్యవసాయబావుల వద్ద నుంచి తెచ్చుకుంటున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే ముందు నీటి సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాం

నీటి సమస్యను అధిగమించడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాం. రాచకాల్వ సమీపంలోని బోరు నుంచి వచ్చే పైప్‌లైన్‌ను సవరించి కనెక్షన్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. నాలుగవ వార్డుకు ప్రత్యేక పైప్‌లైన్ వేస్తాం.

– రమాదేవి, పంచాయతీ కార్యదర్శి, జనంపల్లి

వైభవంగా రథోత్సవం

భూదాన్‌పోచంపల్లి: మున్సిపల్ కేంద్రంలోని నల్ల వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో శనివారం 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించారు. కవిడె రాజ్‌కుమార్, మణికంఠ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ మోటె రజితరాజు, చేరాల నర్సింహ, పట్టణ అధ్యక్షుడు లవకుమార్, వెంకటేశ్, శివ, యూత్ గౌరవ అధ్యక్షుడు చేరాల సుధీర్‌కుమార్, అధ్యక్షుడు వంగూరి బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు దొడ్డమోని సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను గ్రామాల్లోనే స్వీకరించాలి

వలిగొండ: ఉచిత విద్యుత్ పథకంలో పేర్లు రాని వారి దరఖాస్తులను గ్రామాల్లోనే స్వీకరించాలని సీపీఎం మండల కార్యదర్శి స్వామి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎండిపోతున్న పంట పొలాలను అధికారుల ద్వారా పరిశీలన జరిపించి నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వాలని తెలిపారు.

మోత్కూరులో మినీ స్టేడియం నిర్మించాలి

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలో మినీ స్టేడియం నిర్మించాలని కోరుతూ రాష్ట్ర థగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు యాదయ్య, మండల ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవినేని కృష్ణారావు కోరారు. ఈమేరకు శనివారం మోత్కూరుకు వచ్చిన ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోత్కూరు మండలం నుంచి పలువురు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని తెలిపారు. సరైన సదుపాయాలు లేక ముందుకు వెళ్లలేకపోతున్నారని, వారి సౌలభ్యం కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని తెలిపారు.

కొనసాగుతున్న ఉర్సు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండలోని హజ్రత్ గాలీబ్ షాహిద్ దర్గాలో ఉర్సు కొనసాగింది. శనివారం పలువురు భక్తులు దర్గాను దర్శించుకున్నారు. దర్గాపై దట్టీలను కప్పి, పూలను వేసి మొక్కులను చెల్లించుకున్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

చౌటుప్పల్: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. కైతాపురం–ఎల్లగిరి–తూప్రాన్‌పేట ఎంపీటీసీ పరిధిలో నిర్వహించనున్న కేవైటీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఈ పోటీల ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, గుడ్డేటి యాదయ్య, స్థానికులు రిక్కల భాస్కర్‌రెడ్డి, ఎండీ.ఇబ్రహీం, వెల్మ రామలింగేశ్వర్‌రెడ్డి, రిక్కల మహేందర్‌రెడ్డి, బాలగోని నర్సింహ, మానె ప్రవీణ్‌రెడ్డి, కందగట్ల జంగారెడ్డి, బక్కతట్ల శ్రీశైలం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



టాస్ వేసి పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

మోత్కూరును సుందర పట్టణంగా తీర్చిదిద్దుతా

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీని సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో పలు వార్డుల్లో సీసీరోడ్లకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ చెరువు కట్ట మీదుగా రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, డ్రెయినేజీ, కల్వర్టుల పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధాన రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడానికి మున్సిపాలిటీ నుంచి రూ.36 లక్షలు ట్రాన్స్‌కో శాఖకు చెల్లించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు, పోస్టుమార్టం కేంద్రం విషయంపై సీఎం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. మోత్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానన్నారు. అదేవిధంగా మున్సిపల్ కేంద్రంలోని అంగడిబజార్‌లో ఈద్గాకు ప్రహరీ, మున్సిపల్ కార్యాలయం వద్ద శాలివాహన భవనానికి, కొత్త బస్టాండ్, కాశవాడ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలోని సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సుందరయ్య కాలనీలో ఎన్‌ఆర్‌ఐ పోచం నారాయణ సుమారు రూ.కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ క్లబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, కౌన్సిలర్లు కారుపోతుల శిరీష, మలిపెద్ది రజిత, సుజాత, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు

మోత్కూరు: మండలంలోని ముశిపట్ల గ్రామంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలని వినతి



గుండాలలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మికులు

చౌటుప్పల్: రాష్ట్ర ప్రభుత్వం చేనేత సమస్యలను పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ చేనేత సంఘం నాయకులు శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కందగట్ల భిక్షపతి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడం దురదృష్టకరమన్నారు. చేనేత పథకాల అమలుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 11న హైదరాబాద్‌లోని టెస్కో కార్యాలయం ఎదుట చేనేత కార్మికులతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు కర్నాటి జనార్దన్, సుంకి రవి, గంజి మురళీధర్, కాటబత్తిని భీమయ్య, బత్తుల చంద్రయ్య, దోర్నాల సత్తిబాబు, గోశిక చక్రపాణి, వైకుంఠం, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, హరికృష్ణ, ధనుంజయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

గుండాల: చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం గుండాల మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దుడుక ఉప్పలయ్య మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సంఘంలో ఉత్పత్తి చేసిన వస్తువులను ఖరీదు చేయాలన్నారు. ప్రభుత్వం అందజేయాల్సిన త్రిఫ్ట్ ఫండ్ పథకం నగదు బదిలీ చేయాలని, చేనేత బీమాకు నిధులు విడుదల చేస్తూ పథకాలను పునఃరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు కస్తూరి మధు, చుంచు సత్తయ్య, శ్రీపతి నారాయణ, పగడాల అంబదాస్, రమేష్, పెంటయ్య పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి: వంట గ్యాస్ ధర రూ. 100 తగ్గించిన సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం భువనగిరిలోని వినాయక చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా కార్యదర్శి వైజయంతి, లక్ష్మీరాణి, రాంరెడ్డి, కనకమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు(ఎం): వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షులు ఎడ్ల అనితాసత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులో ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాతి భిక్షపతి, నాయకులు శైలజ, సంధ్య, పుష్ప, అలివేలు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి: ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

అంబులెన్స్‌లో ప్రసవం

బీబీనగర్: పురిటి నొప్పులతో ఉన్న మహిళను శనివారం 108 సిబ్బంది అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించింది. మోటకొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన సలేంద్ర పూజకు పురిటి నొప్పులు రావడంతో శనివారం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. ప్రసవం ఇబ్బందికరంగా ఉండడంతో వైద్యులు గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారు. బీబీనగర్ 108 సిబ్బంది పూజను గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా గూడూరు టోల్‌ప్లాజా వద్దకు రాగానే పురుటి నొప్పులు ఎక్కువయ్యాయి. ఈఎంటీ రవికుమార్ ఆమెకు డెలివరీ చేయగా ఒక మగ, ఒక ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లి పిల్లలు క్షేమంగా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు.

గడ్డివాము దగ్ధం

అడ్డగూడూరు: మండల పరిధిలోని డి.రేపాక గ్రామానికి చెందిన రైతు భీమనబోయిన శ్రీను వ్యవసాయ భూమిలోని గడ్డివాము దగ్ధమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం రైతు తన వ్యవసాయ భూమిలో పశువులను కట్టేసి, గడ్డివాము నుంచి కొంత గడ్డిని తీసుకువచ్చి మేత వేసి వెళ్లిపోయాడు. మరునాడు తెల్లవారుజామున గడ్డి దగ్ధమవుతుందని దాచారం గ్రామానికి చెందిన రమేష్ ఫోన్‌లో బాధిత రైతుకు ఫోన్ చేసి తెలిపాడు. శ్రీను అక్కడి వెళ్లి చూడగా సమారు 180 కట్టల గడ్డి పూర్తిగా దగ్ధమైంది. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివామును దగ్ధం చేసినట్లు బాధిత రైతు శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

కక్కిరేణిలో ఫిట్నెస్ రన్



రామన్నపేట: ఫిట్నెస్ రన్‌లో పాల్గొన్న మహిళలు

రామన్నపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నారీ ఫిట్నెస్ రన్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో యువకేంద్రం జిల్లా వలంటీర్ కంబాలపల్లి సంపత్‌కుమార్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, బెలిదె సంపత్, ఈదులకంటి శివకుమార్, సింగారం శ్రీనివాస్, మహిళలు బుర్ర మంగ, పిట్టల వసంత, లక్ష్మి, చిల్ల దేవయాని, తిరుగుడు వరమ్మ, మంగమ్మ, సునీత, ప్రభావతి, అంజమ్మ, పద్మ, ధనమ్మ పాల్గొన్నారు.

కనులపండువగా శివపార్వతుల కల్యాణం



చౌటుప్పల్‌లో శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



రామన్నపేట: వెల్లంకిలోని శివాలయంలో నిర్వహించిన అభిషేకంలో పాల్గొన్న భక్తులు

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ చైర్మన్ బొబ్బిల్ల మురళి, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, కాంశెట్టి శైలజ, తాడూరి శిరీష, ఆలయ ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, పోలోజు శ్రీలత శ్రీనివాస్‌చారి, వెంకటేశం, నర్సింహ, ప్రముఖులు మంచికంటి భాస్కర్, చిక్క నర్సింహ, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, మొగుదాల రమేష్, ప్రకాష్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

రమణేశ్వరంలో ఎమ్మెల్యే పూజలు

భువనగిరి రూరల్: భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలోని రమణేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పీసీసీ ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, ఎల్లంల జంగయ్య, మట్ట శంకర్ బాబు తదితరులున్నారు.

రామన్నపేట: మండలంలోని సిరిపురం పార్వతీ పరమేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి దివ్యకల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అదేవిధంగా రామన్నపేట, ఇంద్రపాలనగరం, కక్కిరేణి గ్రామాల్లో శుక్రవారం రాత్రి కల్యాణ మహోత్సవం జరిపించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, వైస్‌చైర్మన్ రాపోలు రమేష్, ఎంపీటీసీ బడుగు రమేష్, తాజామాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, రామాలయం చైర్మన్ కట్ట దశరథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంతో పాటు మొరిపిరాల, కొరటికల్, రహీంఖాన్‌పేట, కూరెల్ల, పల్లెర్ల, సర్వేపల్లి, కప్రాయపల్లి తదితర గ్రామాల్లో శివరాత్రి ఉత్సవాలు ముగిసాయి. శుక్రవారం రాత్రి శ్రీపార్వతి పరమేశ్వరుల కల్యాణం నిర్వహించారు. శనివారం అన్నదానం చేశారు.

ముగిసిన శివరాత్రి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం: మహా శివరాత్రి వేడుకలు శనివారం ఉత్సవ విగ్రహాల ఊరేగింపుతో ముగిశాయి. సంస్థాన్ నారాయణపురం, రాచకొండ, జనగాం, సర్వేల్, పుట్టపాక, గుజ్జ, గుడిమల్కాపురం, చిల్లాపురంలోని దేవాలయంలో తదితర గ్రామాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు.

శివాలయాల్లో అన్నదానాలు

భువనగిరి రూరల్: మండలంలోని ముత్తిరెడ్డిగూడెం, తాజ్‌పూర్, గౌసనగర్, చందుపట్ల, వీరవెల్లి గ్రామాల్లో శివపార్వతుల కల్యాణం సందర్భంగా శనివారం అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రంథాలయ కమిటీ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనర్సింహరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండల కేంద్రంలోని గుడిబావి చౌరస్తా వద్ద గల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎలబోయిన రవిశంకర్, శ్రీహరి, విశ్వనాథ్, భరత్, బండి మహేష్ గౌడ్, భరత్ రాజ్, అజయ్ రెడ్డి, ధనుష్ పాల్గొన్నారు.

రాజాపేట: శివరాత్రి సందర్భంగా మండలంలోని కుర్రారం, రఘునాథపురం గ్రామాల్లో శివపార్వతుల కళ్యాణోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం కుర్రారం త్రిలింగ బసవేశ్వరాలయం, రఘునాథపురం రామస్వామి గుట్టపైన ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని మహదేవ్‌పురం గ్రామంలోని శ్రీవేణుగోపాల, ఉమా మహేశ్వర స్వామి ఆలయాల బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్ శనివారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలకృష్ణ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ప్రభాకర్, గాండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రావి నారాయణరెడ్డి పేరున విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి



దీక్షను ప్రారంభిస్తున్న ఏశాల అశోక్

భువనగిరి రూరల్: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి పేరున విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని నవ సంఘర్షణ సమితి జాతీయ చైర్మన్ పంజాల జైహింద్ గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో రావి నారాయణరెడ్డి ఇంటి ఎదుట ఒక్కరోజు దీక్ష చేపట్టారు. నిరుపేదలకు సుమారు 500 ఎకరాల పంచిన రావి నారాయణరెడ్డి త్యాగమూర్తని కొనియాడారు. దీక్షకు సీపీఐ సంఘీభావం ప్రకటించింది. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు మరిపల్లి రాములు, కప్పల రవి, పట్కారి సత్యనారాయణ, వంగర సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

అడ్డగూడూరు: మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సోమ నారాయణ ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకున్నారు. ఈసందర్భంగా శనివారం ఆయనను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల నాయకులు వల్లంభట్ల రవీందర్, వెంకటయ్య, రమేష్, సోమయ్య, చైతన్య, అశోక్, నాగరాజు తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని చోక్లతండాలో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఎంపీటీసీ సభ్యుడు మోహన్ బాబునాయక్, మాజీ సర్పంచ్ సరిత శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజారాంనాయక్, వార్డు సభ్యులు భూక్య మధు, కిషన్, వినాయక్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మహిళా కమిటీ ఎన్నిక

వలిగొండ: మండలంలోని గోకారంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (పెద్దమ్మ తల్లి పాలక మండలి) మహిళా కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నూకల స్వాతి, ఉపాధ్యక్షురాలిగా బుంగపట్ల నాగమణి, కార్యదర్శిగా నూకల కావ్య, కార్యవర్గ సభ్యులుగా కట్ట ప్రమీల, రొయ్యల కావ్య, మెడగోని మారెమ్మ, రొయ్యల అంజమ్మ, కట్ట లావణ్య, కట్ట అందాల ఎన్నికయ్యారు.

బండకొత్తపల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా సోమయ్య

గుండాల: మండలంలోని బండకొత్తపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికను శనివారం ఎన్నికల అధికారి రంజిత్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మంద సోమయ్య, ఉపాధ్యక్షుడిగా ఎం.చంద్రయ్య, కార్యదర్శిగా ఎం.రవితో పాటు ఆరుగురు డైరెక్టర్లను ఎన్నుకున్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

రామన్నపేట: విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హైదరాబాద్ నిజాం కళాశాల ఎన్‌ఎస్‌యూఐ ప్రెసిడెంట్ బోయపల్లి నిఖిల్‌సాయి అన్నారు. రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన నిఖిల్‌సాయి ఇటీవల నిజాం కళాశాల అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. శనివారం అతడి స్వగ్రామంలో కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. వారిలో ఎంపీటీసీ వనం హర్షిణీచంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మోటె మారయ్య, యూత్ మండల అధ్యక్షుడు గుర్జాల మహేష్‌రెడ్డి, బోయపల్లి శ్రీశైలం, గోపగోని మల్లయ్య, బాలగోని శివ, ఆకిటి శివ తదితరులున్నారు.

చలివేంద్రం ప్రారంభం

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్ చౌరస్తా వద్ద లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సేవా ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్, క్లబ్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్, కార్యదర్శి కొసునం రాంరెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, కాల్వ స్వాతి, మాటూరి యక్షాలు, లక్ష్మీనాయక్, రజిత, పావని పాల్గొన్నారు.

అమృతమ్మ, శంకరయ్య దంపతులకు నివాళి

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల అభివృద్ధికి మాజీ ఎంపీపీ జన్నాయికోడె అమృతమ్మ, శంకరయ్య దంపతులు చేసిన సేవలు మరువలేనివని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం గౌడ్ అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి వారి జ్ఞాపకార్థం నేతాజీ, శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పాఠశాల సాంస్కృతికోత్సవాలను ఆమె ప్రారంభించారు. అంతకుముందు అమృతమ్మ, శంకరయ్య చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, బహుమతి దాతలు జన్నాయికోడె నగేష్, జన్నాయికోడె యుగంధర్, మాజీ జెడ్పీటీసీ పి. పూర్ణచందర్‌రాజు, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, నాయకులు యాస లక్ష్మారెడ్డి, రచ్చ గోవర్ధన్, పోతగాని మల్లేశం గౌడ్, యువజన సంఘల అధ్యక్షులు శ్యంతన్‌రాజు, కోరె మల్లేశం, ప్రధాన కార్యదర్శులు ఎలిమినేటి మురళికృష్ణ, మజ్జిగ నరేష్ పాల్గొన్నారు.

మురుగు నీటిని తొలగించాలి

గుండాల: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రోడ్డుపై నిలిచిపోయిన మురుగు నీటిని తొలగించాలని గ్రామస్తులు కోరారు. శనివారం వారు స్థానికంగా మాట్లాడుతూ గ్రామంలోని 7, 9 వార్డుల్లో మురుగు నీటి కాల్వలను గ్రామ పంచాయతీ సిబ్బంది శుభ్రం చేయక పోవడంతో మురుగు కాల్వలు చెత్తచెదారంతో నిండిపోయి మురుగు నీరు రోడ్డు మీదకి వస్తుందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా సమస్య పరిష్కరించడం లేదని ఆరోపించారు.

ఘనంగా శతఘటాభిషేకం



పూజల్లో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి: మున్సిపల్ కేంద్ర పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శతఘటాభిషేకం నిర్వహించారు. చిన్నేటి నుంచి పవిత్ర జలాలను తీసుకొని శివలింగానికి అభిషేకం చేశారు. అదేవిధంగా యజ్ఞం, హనుమాన్ అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, దేవాలయ కమిటీ చైర్మన్ కుడికాల భిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పొత్తబత్తిని యాదగిరి, కడవేరు వెంకటేశం, మెరుగు యతినందం, అంకం పాండు, కడవేరు చంద్రమౌళి, రాము, సీత కృష్ణ, మల్లేశం, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.